నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
శుక్రవారం
06,జూన్,2025

# సరిహద్దు మాటున ఇసుక దందా



**నవాబ్‌పేట-నవభూమి :** ఏంది సారు ఇట్టావచ్చినవ్.. ఇది నీ బార్డర్ కాదు.. మీకు సంబంధమే లేదు. ఇది జడ్చర్ల పరిధికి వస్తోంది.. వెళ్లండి ఏమైనా ఉంటే మీ మండలంలో చూసుకో.. జడ్చర్ల పోలీసులు వచ్చినప్పుడు సార్ మీరు మమల్ని బెదిరిస్తే బెదరం నీ ఇష్టముంటే కేసు చేసుకో.. మాది నవాబ్‌పేట మండలం పరిధికి వస్తుంది. ఇది పోలీస్ అధికారులకు ఎదురయ్యే సమస్య. జడ్చర్ల, నవాబ్‌పేట మండలాల సరిహద్దు మాటున ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్ ఇసుక అక్రమ రవాణకు అడ్డాగా మారింది. దీంతో ఇసుక వ్యాపారులు రాత్రీ పగలు తేడా లేకుండా ఇసుక తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్, ఒల్లూర్, ఖానాపూర్, నవాబ్‌పేట మండలంలోని కారుకొండ, సిద్ధోటం, తీగలపల్లి గ్రామాల మధ్య ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ రిజర్వాయర్‌లో వివిధ గ్రామాలకు చెందిన ఇసుక వ్యాపారులు రిజర్వాయర్ గుంతల్లో నీరు ఉండటంతో టిప్పర్ల ద్వారా మట్టి తీసుకొచ్చి ఇక్కడ కృత్రిమ ఇసుక తయారు చేసి జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో జడ్చర్ల పోలీసులు వస్తే ఇది మీ పరిధి కాదు నవాబ్‌పేటకు వస్తోందని చెప్పి వారిని తిప్పి పంపుతున్నారని, నవాబ్‌పేట పోలీసులు వస్తే జడ్చర్ల పోలీసుల పరిధి అంటూ దాట వేస్తున్నట్లు సమాచారం. దీంతో రెండు మండలాల పోలీసులు సరిహద్దు ప్రాంతం కావడంతో మనకెందుకులే అన్నట్లు వెనక్కి తగ్గడంతో ఇసుక వ్యాపారులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.

## కరాటే విజేతలను అభినందించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి.జూన్ 05 :**ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన హన్మ.కొండ జిల్లా బిఎంఆర్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులను గురువారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కుమతి కటాస్ విభాగంలో విజేతలుగా నిలిచిన ఆరుగురు విద్యార్థులను ఎంపీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వరంగల్ఎంపీ మాట్లాడుతూ ఆత్మరక్షణ కొరకు కరాటే తప్పనిసరని విద్యార్థులు మంచి నైపుణ్యంతో ప్రదర్శించి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలన్నారు. బాలికలు చదువుతో పాటు ఆపదలాంటి సమయంలో తమకు తామే రక్షించు కునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ఎంపీ అన్నారు.ప్రతిభా వంతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని శిక్షణకల్పిస్తున్న కరాటేమాస్టర్లను ఎంపీ అభినందించారు. ఈకార్యక్రమంలో అంతర్జాతీయ కరాటే రిఫరి సంతోష్, కరాటే కోచ్లు గణేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల బీఆర్ఎస్ బృందం


### జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**పాలకుర్తి నవభూమి జూన్ 05 :**జనగామ జిల్లా దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు గంగారపు అరుణ్ కుమార్,సోదరి వివాహం ఆలేరులో ఒక పంక్షన్ లో జరుగగా,ఈ వేడుకలో ముఖ్య అతిథిలుగా బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, దేవరుప్పుల మండల అధ్యక్షులు తీగల దయాకర్ గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమన్న,బీఆర్ఎస్ నాయకులు ఎలా సుందర్, రామ్ సింగ్, చింత రవి,జోగు సోమనర్సయ్య,కోతి ప్రవీణ్ ,బోనగిరి యాకన్న, మేడ విద్య సాగర్, రంగయ్య, వడ్లకొండ వినయ్, బానోతు రాజన్న, గుగులోతు పవన్, మహేష్ యాదవ్, సామ్రాట్, చింత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక వ్యక్తి మొక్కను నాటి ప్రపంచ పర్యావరణాన్ని కాపాడాలి

### జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్,పి.శ్రీనివాస్ రావు





**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 05 :**సమాజంలో ప్రతి ఒక వ్యక్తి మొక్కను నాటిప్రపంచ పర్యావరణాన్ని కాపాడాలని జిల్లాసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్స్ పాల్ పి.శ్రీనివాస్ రావుకోరారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, .జీవితంలో ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచుతూ పర్యావరణాన్ని మనమంతా కలసికట్టుగా కలసి కాపాడు కుందామని పిలుపు నిచ్చారు. ఈకార్య క్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఏ.నర్సింహులుపిడి కిషన్తో పాటు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ లక్ష్యాలనుసాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 05 :**రాష్ట్రప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందించాలని సంకల్పాన్ని నెరవేర్చేందుకు అధికారులు అంకితభావంతోపనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ ఆదేశించారు.గురువారం సన్న బియ్యం పంపిణీపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పట్టణంలోని 2 నిత్యవసర దుకాణాలను సందర్శించిపంపిణీవిధానాన్నిపరిశీలించారుఈసందర్భంగా అదనపు కలెక్టర్,మాట్లాడుతూ.మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయా లన్నారు.మండల స్టాక్ పాయింట్లను కూడా సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ లో జాప్యం తగదని వేగవంతంగా చేపట్టాలన్నారు.



## భూ భారతి రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

◆ కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహాశీల్దార్ నాగరాజు ◆ చిదినపెల్లిలో 178, ధన్వాడలో 329 దరఖాస్తుల స్వీకరణ





**కాటారం,జూన్ 5 నవభూమి ప్రతినిధి:**భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సూచించారు.కాటారం మండలం చిదినపెల్లి, ధన్వాడ గ్రామాలలో గురువారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లా లోని మండలాలు,రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేల చర్యలు తీసుకున్నామని సబ్ కలెక్టర్ తెలిపారు.భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు,సర్వే నెంబర్ మిస్సింగ్,పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామ కేసులు,హద్దుల నిర్ధారణ,పార్ట్ – బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,నిర్దేశిత గడువు లోపు సమస్య లను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాల లో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాల కు సహకరించాలని సబ్ కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ,హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు,సిబ్బంది పనితీరును సబ్ కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో చిదినపెల్లి గ్రామంలో 178,ధన్వాడ గ్రామంలో 329. మొత్తం 507 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కాటారం తహసీల్దార్ నాగరాజు, నాయబ్ తహసీల్దార్ రాం మోహన్ లు తెలిపారు.సబ్ కలెక్టర్ వెంట కాటారం తహశీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ రాంమోహన్, ఆర్ఐ వెంకన్న,రెవెన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్






**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 05 :**వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోప్రభుత్వంనిర్దేశించిన 30 లక్షల 50 వేల మొక్కలు నాటేందుకు వనమహోత్సవం లక్ష్యాలను అదేవిధంగా జల శక్తి అభియాన్, సీజనల్ వ్యాధులు వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు కార్యాచరణ ప్రణాళికరూపొందించుకోవాలన్నారు.ఆయా శాఖల వారీగా లక్ష్యాలు రూపొందించుకొని రోజు వారి నివేదికను అందించాలన్నారు.ముందుగా వనమహోత్సవంపై కలెక్టర్ మాట్లాడుతూ,అటవీశాఖలోను,అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు.జిల్లాలోని గ్రామపంచాయతీలు, హాస్టల్స్, స్కూల్స్ గ్రంథాలయాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు పశువైద్య కేంద్రాలు ప్రభుత్వ భవనాలు, రైతు వేదికలు, అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరిగా మొక్కలను నాటింపచేయాలన్నారు.అలాగే పంచాయతీ రాజ్ రహదారులు రోడ్లు భవనాల శాఖ రహదారులు వెంట అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ చేపట్టాలని, ప్రతి మొక్క వివరాలు రిజిస్టర్లో నమోదయి ఉండాలన్నారు.బడిబాట నిర్వహించే గ్రామ సభలలో వనమహోత్సవంపై ఆవశ్యకత గురించి తెలియ చెప్పాలన్నారు.జాతీయ కుటుంబ లబ్ధి పథకంపై గ్రామ సభలలో తెలియచెప్పాలని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరంలలోపు చనిపోయిన వారి వివరాలు సేకరించాలన్నారు. సంపాదించే కుటుంబం పెద్దను కోల్పోతే ఆకుటుంబం కష్టాల పాలు కాకూడదన్నది జాతీయ కుటుంబ లబ్ధి పథకం యొక్క లక్ష్యం అన్నారు. నిధులు సమృద్ధిగా ఉన్నందున అర్హులైన పేదలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.జలశక్తి అభియాన్ లక్ష్యాలను సాధించాలన్నారు ప్రతి ప్రభుత్వసంస్థకు తప్పని సరిగా వర్షపు నీరు ఇంకింపజేసేందుకు సోక్ పిట్ నిర్మించాలన్నారు.ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు కలెక్టర్ కార్యాలయంలో నమూనా ఇంకుడు గుంతలు నిర్మించి అవగాహన కలగజేయాలన్నారు.సీజనల్ వ్యాధులపై మాట్లాడుతూ మలేరి యా, డెంగ్యూ, చికెన్గున్యా వంటివి రాకూడదన్నారువర్షంకురిసిన మరుసటిరోజు నీటినిల్వ ప్రాంతాలను గుర్తించి దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. త్రాగు నీటిని క్లోరినేషన్ చేయిస్తూ రిజిస్టర్లలో నమోదుచేయాలన్నారు.దోమలు ఎక్కువగా ఉన్న మురికివాడలలో ఫాగింగ్ చేయించాలి అని కలెక్టర్ సూచించారు జ్వరంతో బాధ పడుతూ ఆసుపత్రులకువచ్చినప్రతిఒక్కరికి రక్తపరీక్షలు నిర్వహించాలని అత్యధికంగా రక్తనమూనాలు సేకరించి ఎటువంటి మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలి అన్నారు.ఈసమావేశంలో జడ్పీ సీఈవో మాధురిషా, డిఆర్డిఏ పిడి వసంత డిపిఓ స్వరూప డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు వ్యవసాయశాఖఅధికారి రామారావు నాయక్ పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్ ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ బీసీ సంక్షేమ అధికారి రవీందర్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంకు పెరిగిన ప్రజాకర్షణ

◆ దుకాణాల ముందు తెల్లారుజాము నుండే కార్డుదారులు





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 5:**–ధనికుల మాదిరిగానే పేదలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పంపిణి వ్యవస్థ సన్న బియ్యం పథకానికి పెద్దఎత్తున ప్రజలు ఆకర్షితులవుతున్నారు, బారులు తీరి తీసుకుంటున్నారు. చౌక ధరల దుకాణాలలో ఒక్కొక్క సభ్యుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్న నేపథ్యంలో ఒక కుటుంబంలో నలుగురున్నట్లయితే 6 కిలోల చొప్పున ఆ కుటుంబానికి 24 కిలోల బియ్యం ప్రతినెల లభిస్తుందన్న విషయం విధితమే. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల ప్రక్రియమీ ప్రారంభించిన నేపథ్యంలో సన్నబియ్యానికి మరింత డిమాండ్ పెరిగింది. జూన్ నెల నుంచి జూలై ఆగస్టు (3 నెలల) రేషన్ సన్న బియ్యం ఒకేసారి ఇస్తున్న నేపథ్యంలో (కార్డుదారులు) లబ్ధిదారులు తెల్లారు జాము నుంచే రేషన్ షాపుల వద్ద క్యూ కట్టుతున్నారు. మిర్యాలగూడ మండలంలో 40 రేషన్ షాపులు ఉండగా, మిర్యాలగూడ పట్టణంలో 43 రేషన్ షాపులు ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 26 వద్ద మూడు నెలల రేషన్ సన్న బియ్యం తీసుకునేందుకు తెల్లారుజాము నుంచే తెల్లరేషన్ కార్డుదారులు దుకాణాల వద్ద బస్తాలు, చెప్పులు క్యూలో పెట్టి గంటల కొద్దీ వేచి ఉంటున్నారు. శ్యామల అనే మహిళ కార్డుదారులు ఉదయం గంటలకే వచ్చి చౌక ధరల దుకాణాల వద్ద బియ్యం కోసం ఖాళీ బస్తాతో వచ్చి పండుకున్నట్లు సైదమ్మ ఇతర కార్డుదారులు పేర్కొన్నారు. ఆలస్యమైతే మూడు నెలల సన్నబియ్యం తమకు ఎక్కడ లభిస్తుందో లేదో అనే అనుమానాలను వ్యక్తం చేస్తూ ముందస్తుగా కుటుంబానికి అవసరమైన సన్నబియ్యాన్ని తీసుకొనేందుకు లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. ఉదయం 5 –6 గంటల నుండి చౌక ధరల దుకాణాల వద్దకు వచ్చి ఉదయం 10 గంటల వరకు లబ్ధిదారులు సన్నబియ్యం కోసం పడిగాపులు కాస్తూ చౌకధరల దుకాణాలు తెరిచిన వెంటనే సన్నబియ్యాన్ని కొనుగోలు చేసి ఆనందం వ్యక్తం చేస్తూన్నారు. కార్డుదారులు తమ వార్డు పరిధిలో కాకుండా ఏ ప్రాంతంలోనైనా రేషన్ షాపు నుంచి సన్న బియ్యం తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిన చాలామంది రేషన్ కార్డుదారులకు స్టాక్ ఉన్నంత మేరకు సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందించే చౌక ధరల దుకాణాల వద్దనే బారులు తీరడం విశేషం. ఏదేమైన సన్నబియ్యం పథకం అధికార కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సానుకూలంగా మారిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.



## శిలాధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి





**పాలకుర్తి నవభూమి 05 :**యన్నం సుధాకర్ రెడ్డి,సీత రావమ్మాల ఆహ్వానం మేరకు..ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బానిగండ్లపాడు గ్రామంలో గురువారం ఎంతో భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి సహిత శిలాధ్వజ శిఖర సహిత పరమేశ్వర, సుబ్రహ్మణ్య, గణపతి సహిత ఆదిత్యాది నవగ్రహ జంట నాగుల విగ్రహాలతో పాటు అశ్వత్థ వృక్షాల ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి భట్టి విక్రమార్కభట్టి నందిని,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారంహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఈ గ్రామం నాకు వ్యక్తిగతంగా చాలా దగ్గర.మా అత్తగారు ఈ ఊరిలోనే జన్మించారు.అలాంటి గ్రామంలో జరుగుతున్న పవిత్ర కార్యక్రమానికి హాజరై దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.నా జీవితంలో ఆధ్యాత్మికతకు ఎంతో ప్రాధాన్యం ఉంది, దేవాలయాలు మనకు శక్తినిస్తుంది,మార్గనిర్దేశం చేస్తుంది.ఈ దేవాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా అని తెలియజేశారు.భట్టి నందిని వ్యాఖ్యానిస్తూ..ఈ గ్రామం అభివృద్ధిలో ఝాన్సి రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం.గ్రామ అభివృద్ధికి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు.ఈ ఆలయ ప్రతిష్ఠలో కూడా సహకారం ఎంతో ఉంది.ఇలాటి ఆధ్యాత్మిక కేంద్రముల ద్వారా సమాజం సత్సంప్రదాయాలను నిలుపుకుంటుంది అని అన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవనం ప్రారంభం






**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 05 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం రెడ్డి పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ సంఘం భవనాన్ని భూదాతలు గంగిడి నరసింహారెడ్డి, గంగిడి ప్రతాప్ రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో కలిసి పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ సాని చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల నాగిరెడ్డి ,ఏనుగు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సగ్గ మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి కొమురెల్లి శేఖర్ రెడ్డి కోశాధికారి కేసారం కొండల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి మాజీ అధ్యక్షులు గుణం గారి సదానంద రెడ్డి, నాయకులు ఏనుగు కిషన్ రెడ్డి ,బొక్క బాల్రెడ్డి, గంగిడి సుదర్శన్ రెడ్డి నోముల భీమ్ రెడ్డి మరియు సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో ప్రత్యేక పూజలు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 05 :**భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి, పోతరాజు పండుగ సందర్భంగా గురువారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళాలు నగరపుర వీధుల గుండా పోతరాజుల విన్యాసాలతో డప్పు వాయిద్యాల మధ్య భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వీరితోపాటు ఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ నాయకులు కంటే లింగస్వామి యాదవ్,కందాడి సత్తిరెడ్డి, నోముల బసవ రెడ్డి, దుద్యాల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఓసిపి-2 ఉపరితల గనినలో పర్యటించిన డైరెక్టర్

రామగిరి, జూన్ 05 నవభూమి న్యూస్:రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గనిలో డైరెక్టర్(ఇ%ఠ%ఎం) డి.సత్యనారాయణ రావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ముందుగా వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం యంత్రాల వినియోగంతోపాటు, నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, రూపొందించిన ప్రణాళికల వివరాలను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని, ఉపరితల గనిలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖర బాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ యం.వి.ఎన్.ఎ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, అధికారులు పులి మహేందర్, తేజ, షబ్బిరుద్దీన్, తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 05 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉమెన్స్ ఫర్ టి ప్లాంటేషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి పర్యావరణ ర్యాలీ నిర్వహించి అనంతరం మహిళలతో చెరువు వద్ద మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యతమైతున్న ప్రపంచాన్ని రక్షించాలంటే చెట్లు మాత్రమే పరిరక్షణ అని ఆయన అన్నారు. భవిష్యత్తు తరాలకు పచ్చదనంతో కూడిన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించిన బాధ్యత ప్రతి ఒక్కరిని ఆయన కోరారు. కార్యక్రమంలో మహిళ సభ్యులతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమరబండ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు



**కోదాడ జూన్ 5(నవభూమి ప్రతినిధి) :**కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో నీ ప్రాథమిక పాఠశాలలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించి మాట్లాడాలి.భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతీ రెవిన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రైతులు తమ సమస్యల దరఖాస్తులను సదస్సు ల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ వాజీద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య,ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ శశిధర్, మాజీ సర్పంచ్ సంపేట రవిగౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్ గౌడ్, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యూబాకు అండగా నిలబడతాం


### ఆ దేశ ప్రజానీకానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తాం



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**క్యూబా పై అమెరికా ఆంక్షలు విధించడం మూలంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తిన్నదని వారి ఆదుకునేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసులు చేస్తున్నామని సిపిఎం వాణిజ్య భవన్ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మినారాయణ తెలిపారు.గురువారం వాణిజ్య భవన్ వద్ద విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబా పై అమెరికా ఆంక్షలు అన్యాయమైనవి, అమానవీయమైనవి అన్నారు. ఈ ఆంక్షలు క్యూబా ప్రజల జీవితాన్ని తీవ్రంగా దెబ్బతిస్తున్నాయన్నారు. అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు వల్ల క్యూబా దేశం 65 ఏళ్ల నుండి నలిగిపోతుందన్నారు. అమెరికా ఆంక్షలు క్యూబా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీశాయన్నారు. అమెరికా యొక్క ఏకపక్ష ఆంక్షలు అనైతికమైనవి అని అన్నారు. అమెరికాకు 90 కిలోమీటర్లు దూరంలో ఉన్న కమ్యూనిస్టు దేశాన్ని లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. దీని ఫలితంగా క్యూబా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా ఆహారం, ఔషధాలు, ఇందనము వంటి అత్యవసర వస్తువుల కొరత క్యూబా ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందన్నారు. క్యూబా ప్రజల ఆకాంక్షలు, వారి స్వాతంత్ర పోరాటం, మానవ హక్కుల గౌరవం కోసం వారు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేస్తూ క్యూబా ప్రజలకు ఆర్థిక సహాయం కొరకు విరాళాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య భవన్ శాఖ నాయకులు గోగుల సురేష్ ,చిత్రం భద్రమ్మ,జగన్ ,జ్యోతి,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి

**మిర్యాలగూడ నవభూమి జూన్ 5:-** విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మ జ్యోతి రావుఫూలే బిసి భవన్, సంత్ సేవాలాల్ రాగ్యనాయక్ భవన్, అంబేద్కర్ భవన్ పరిసరాలలో మొక్కలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బిఎల్ఆర్ నాటారు, నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న చెట్లు తగ్గి కాలుష్యం వలన పర్యావరణం పూర్తిగా కాలుష్య మయవుతుందనీ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, టిపిబిఓ తేజ, మెప్మా టిఎంసి పి.బక్కయ్య, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాలకు,విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

◆ ఆర్టీసి టూర్ ప్యాకేజీలను వినియోగించు కోవాలి ◆ భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు

**కాటారం,జూన్ 5 నవభూమి ప్రతినిధి:**పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టీసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు ఒక ప్రకటనలో తెలియజేసారు. గురువారము రోజున భూపాలపల్లి ఆర్టీసి డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు.టూర్ 1:- ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి,కొండ పోచమ్మ వేములవాడ,కొండగట్టు,ధర్మపురి సందర్శించి రాత్రి భూపాలపల్లి కి ఎక్స్ ప్రెస్ బస్సు చేరుకుంటుందని,ఒక్కొక్కరికి రాను ఫోను చార్జీలు.680/- రూపాయలు అని,టూర్ 2 :- ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రాచలం,పర్ణశాల, మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి భూపాలపల్లి కి ఎక్స్ ప్రెస్ బస్సు చేరుకుంటుందని, ఒక్కొక్కరికి రాను ఫోను చార్జీలు.700/- రూపాయలు అని,టూర్ 3:- ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లి కి ఎక్స్ ప్రెస్ బస్సు చేరుకుంటుదని ఒక్కొక్కరికి రాను ఫోను చార్జీలు.770/- రూపాయలు అని,టూర్ 4:- రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయస్వామి ఆలయం,ఆలంపూర్ జోగులాంబ దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లి కి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ -పోనూ చార్జీలు:-1700/- రూపాయలు అని,టూర్ 5 :- రెండు రోజులలో




భూపాలపల్లి నుండి విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవాలయం,అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లి కి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ పోనూ చార్జీలు :-2150/- రూపాయలు అని తెలిపారు.ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర్ణయించామని,ఆర్టీసీ సేవలను వినియోగించు కోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కోరారు.పూర్తి సమాచారం కోసం.9959226707, 9701967519,9849425319,9908336391 నెంబర్లలో సంప్రదించ గలరని తెలిపారు.

# లోహ విజ్ఞానంపై అద్భుతం

◆ ఆవిష్కరించిన ఎమ్మెల్సీలు సిరికొండ, దాసోజు

**నవభూమి :**"ప్రపంచంలో అత్యంత నాణ్యమైన కత్తుల తయారీకి ప్రధాన కేంద్రం డమాస్కస్. అయితే, ఈ కత్తుల తయారీకి తెలంగాణలో ఉత్పత్తయ్యే ఉక్కును డమాస్కస్ దిగుమతి చేసుకునేది. పైగా, ఒక ముద్ద ఉక్కు కు పది రేట్ల బంగారు ముద్దలను మన తెలంగాణా ఉక్కు తయారీ దారులకు అందచేసే వారట. ఆరువేల సంవత్సరాలకు పూర్వమే తెలంగాణలో ప్రపంచంలోనే అత్యంత మేలు రకమైన ఉక్కు తయారీ కావడంతోపాటు ప్రపంచంలోని పలు దేశాలకు ఎగుమతి చేసేవారట" ఈ అంశాలతోపాటు ఎంతో విలువైన సమాచారాన్ని అనే గ్రంధంలో పేర్కొన్నారు. డా, శ్రీపెరుందురు జైశంకర్ రాసిన ఈ పుస్తకావిషకరణ నాంపల్లి లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియం లో జరిగింది. జాతీయ విశ్వకర్మ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు ఏ. పద్మాచారి అధ్యక్షతన జరిగిన ఈ పుస్తక ఆవిష్కరణ సభలో ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ, తెలంగాణా కేవలం సాంస్కృతికంగా, చారిత్రకంగా ఉన్నత చరిత్ర కలిగిన తెలంగాణలో అత్యంత నాణ్యమైన ఉక్కు లోహం కూడా ఉత్పత్తి చేసేదని ఆధారాలతో సహా రూపొందించిన ఈ పుస్తకం మంచి పరిశోధనా గ్రంధం గా ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, ప్రస్తుత నిచ్చెనమెట్ల సమాజంలో అద్భుత కళాకారులుగా, నిర్మాణ ప్రతిభ వున్నా విశ్వబ్రాహ్మలు శూద్రులుగా విభజించబడి అణగారిన కులాలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి నాగరికత నేర్పిన విశ్వ బ్రాహ్మణుల గొప్పతనంపై ఈ గ్రంధంలో అద్భుతంగా పేర్కొన్నారని అన్నారు. గ్రంథ రచయిత శ్రీపెరంబుదూరు జైకిసాన్ తెలంగాణాలో ఉక్కు లోహ పరిశ్రమ పరిణామంపై వివరించారు. ఆంగ్లంలో % అని పిలిచే ఉక్కును భారత దేశంలో అత్యంత పదునైన ఆయుధాలు తయారు చేయడానికి ఉపయోగించేవారు. ఈలోహం అధిక కర్బనం కలిగిఉంటుంది. ఇది, ఇనుములాగా మెత్తనైనా లోహం కాదు. ఇనుప ముక్కలను అతి ఉష్ణోగ్రత దగ్గర కరిగించి కర్బనం జోడించి ఉక్కుగా తయారు చేస్తారు. దీనితోనే కత్తులు, చాకులు, పదునైన ఆయుధాల తయారీకి ఉపయోగించేవారు. ఈ ఉక్కును గుజరాత్ లోని క్యాచ్ ఓడరేవుద్వారా పర్షియన్ జలసంధి మీదుగా డమాస్కస్ కు రవాణా చేయబడి సిరియాలో ఆయుధాలు తయారు చేసేవారు. కచ్ మీదుగా ఎగుమతి చేసినందున ఈ లోహాన్ని కచ్చి లోగా పిలిచే వారట. 1750 లో డమాస్కస్ లో మన లోహంతో కత్తులు,



ఆయుధాల తయారీ నిలిచిపోయిందని ఈ గ్రంథంలో సవివరంగా తెలిపారు.మహమ్మద్ ప్రవక్త వాడిన ఖడ్గాన్ని 'మొహాన్నద్' అని పిలిచేవారు. మొహాన్నది అంటే మంచి భారతదేశం ఉక్కుతో తయారుచేసిన ఖడ్గమని అర్థం. ఇక, మనదేశంలో గుప్తుల కాలం క్రీ.శ. 400 లో నిర్మించిన ఢిల్లీ ఇనుప స్తంభం, ఒర్రిస్సాలోని కోణార్క్ దేవాలయం లో సుమారు 50 నుండి 60 టన్నుల బరువైన దాదాపు 60 ఇనుప స్తంభాలు, ఇప్పటికీ కానవచ్చే ఎన్నో ఫిరంగులు తుప్పుపట్టకుండా ఉంది మన పూర్వీకుల లోహ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఠి%ఔశీశీఓ ుష్ట్రవ ఖీశీతీస్త్రశీవఅ వీమ్శ్రీ జత్ఖుట్ శీట ఐవఎఝఅ% అనే ఈ పుస్తకంలో మొదటి అధ్యాయంలో తెలంగాణ సంక్షిప్త చరిత్ర, ఈ ప్రాంతంలోని ఉక్కు భౌతిక సంస్కృతీ, వివిధ ప్రాంతాల్లో తుప్పుపట్టని ఉక్కు స్తంబాలు, ఫిరంగులు, విశ్వా కర్మల వృత్తి నైపుణ్యం తదితర అంశాల గురించి వివరించారు. రెండు అధ్యాయంలో తెలంగాణాలో పెద్ద రాతి సమాధుల యుగంగురించి, క్రీ.పూ. 6 వేలసంవత్సరాల నాడు ఇక్కడ కనిపించే ఇనుప సంస్కృతిని వివరించారు. మూడవ అధ్యాయంలో తెలంగాణలో అధికంగా ఉక్కు ఆధారిత వస్తువులు తయారయ్యే గ్రామాలు, చిన్న పట్టణాల గురించి వివరించారు. కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణా లో ఉక్కు తయారీలో తేడాలున్నాయని, తెలంగాణలో ఉక్కు తయారీలో ఉక్కు ముద్దలకు 1 % నుండి 2 % కార్బనం కలిపేవారు. ఇతర రాష్ట్రాలల్లో ఇది, 0 .8 % నుండి 1 .2 % కర్బనం కలిపే వారు. అందుకే, తెలంగాణా ఉక్కు అత్యంత ప్రామాణికమైనది.తెలంగాణా లో ఉక్కు లోహానికి సంబందించిన అనేక అంశాలను తెలియ చేసే ఈ పుస్తకం మెటల్స్ పై పరిశోధన చేసే స్కాలర్స్ కు, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రమణ సంగం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ, హైదరాబాద్ డీఆర్ఓ వెంకటా చారి, రాజేందర్ రెడ్డి, వి. రఘునాథ్, రఘువీర్ ప్రతాప్, పెండోట శ్రీను, తంగెళ్ల పల్లి రవికుమార్, కిరణ్ కుమార్, బుద్దారం సుధాకర్, శాంతి కృష్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




**రామగిరి, జూన్ 05 నవభూమి న్యూస్:** పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. జూన్-5, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ముందుగా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి ఉద్యోగులందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉద్యోగులందరిలో అవగాహన కల్పించడం కోసం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐ.ఆర్.ఎస్. సందేశంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించి ఉద్యోగులందరికీ అందచేయడమే కాకుండా చదివి వినిపించారు. తదుపరి ప్లాస్టిక్ వినియోగం తగ్గించడంలో భాగంగా అవగాహన కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు పంపిణీ చేసిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం ఒక ప్రధాన సమస్యపై ప్రపంచ దేశాలన్నీ దృష్టి సారించడం జరుగుతుందని, ఈ సంవత్సరం "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు.కేంద్ర పర్యావరణ,అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ వారు "ఒక దేశం ఒకే లక్ష్యంబీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి" అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. పర్యావరణ సంరక్షణలో వ్యక్తి గత చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ వారి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన మిషన్ లైఫ్ కార్యకలాపాలలో భాగంగా సామూహికంగా చెట్ల పెంపకం, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా తగ్గించడం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడటం, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం తగ్గించడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మనం జరుపుకుంటున్నటువంటి ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సారథ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉండాలని, మనమంతా కలిసి పర్యావరణ హితానికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుని అందించగల్గుతామని అన్నారు. అనంతరం సెక్యూరిటీ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు మొక్కలు నాటారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీకాంత్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, అటవీ విభాగాధిపతి కళ్యాణ్, విభాగాధిపతులు భానుప్రసాద్, సుదర్శనం, జనార్దన్ రెడ్డి, రాజేంద్ర కుమార్, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన అదనపు జిల్లా జడ్జి వేణు





**మిర్యాలగూడ నవభూమి జూన్ 5:-** మిర్యాలగూడ కోర్టు ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఐదవ అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సీనియర్, మహిళా, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, కోశాధికారి గొడ్డేటి సాయికుమార్, కంభం శ్రీనివాస్రెడ్డి, ఎడవల్లి చంద్రశేఖర్రెడ్డి, గోదాల వెంకటరెడ్డి, కర్ణం లింగయ్య, కొంక వెంకన్న, ధూపాటి మట్టయ్య, బాణాల ఉమాశంకర్, సిహెచ్విడి ప్రసాద్, బివి.రమణ, పగిడి ఆంజనేయులు, దేవులపల్లి శ్రీనివాసచారి, బొంగర్ల నాగరాజు, వీర్ల వినోద్, అనే పెద్దమాం కిరణ్, అలుగుబెల్లి స్వరాజ్యం, అనంతుల గంగాభవాని, కోర్టు సిబ్బంది పాల్గొని విజయవంతం చేసినారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడిల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్

### పిల్లలను చేర్పించి బలోపేతం చేయాలి

### అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతి



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 5:-** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ అంగన్వాడిల్లో ఈ ఏడాది నుండి నుండి ముందస్తు పాఠశాల విద్య (ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) పూర్తి స్థాయిలో చేపడుతున్నదని తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి అంగన్వాడీలను బలోపేతం చేయాలని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి బొందు పార్వతి కోరారు. గురువారం ఆమె విలేఖరులతోఓ మాట్లాడుతూ ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడిలలో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా బోధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు. ఎల్కెజి స్థాయి మూడేళ్లు దాటిన పిల్లలకు అందించేందుకు గాను సెక్టార్ వారిగా టీచర్లకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో లేని విధంగా ఫర్నిచర్, పాఠ్య పుస్తకాలు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్కెజి చదువులకు లక్షలు వెచ్చించకుండా పేద పిల్లల కోసం ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అందుబాటులోకి తెచ్చారని ఆమె తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు, పునాది విద్యను సమర్థవంతంగా అందించేందుకు పూర్తి స్థాయిలో టీచర్స్ సిద్ధంగా ఉన్నారనీ, ప్రభుత్వం ప్రారంభిస్తున్న ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట నాయకులు ఇంద్రపల్లి సైదమ్మ, తూడి అరుణ, ప్రమీల, స్వరాజ్యం, విజయ, భారతి, రషీదా, కళమ్మ, స్వరాజ్యం, రజితలున్నారు.

## ఘనంగా శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవం





**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రతిష్టించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం దేవాలయంలో బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివ రామ కృష్ణ శర్మ శ్రీ సంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత ,మానస దేవి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు అలంకరణలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో సామూహికంగా కుంకుమార్చన పుష్పార్చన, గాజుల పూజ, పసుపు కొమ్ముల పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర, లలిత, గణపతి హెూమాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బేలీదే అశోక్, కమిటీ సభ్యులు దేవర్శెట్టి సోమయ్య, యమ వెంకటేశ్వర్లు, మహంకాళి ఉపేందర్, గోపారపు రాజు, బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి, కర్నాటి సూర్యకళ ,కక్కిరేణి పద్మ, మహంకాళి కవిత, ముదిరెడ్డి ప్రభావతి,గోపారపు స్వరూప రాణి, బచ్చు నీరజ, ఓరుగంటి కనకరత్నం, జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 100రోజుల కార్యాచరణ ప్రణాళిక



సిరిసిల్ల జూన్ 05 ఎనవభూమి బ్యూరో :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈరోజు సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయం లో మొక్కల పంపిణీ కార్యక్రమం మరియు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రస్తుతం మానవాళికి చాలా అవసరమైన అంశం దానికి అనుగుణంగా మనం అవకాశం ఉన్న చోట మొక్కలను పెంచడం నీడను ఇచ్చే చెట్లను కాపాడుకోవడం, బహిరంగ మల మూత్ర విసర్జనకు వ్యతిరేకంగా అందరికి మరుగుదొడ్లను నిర్మించుకునే విధంగా అందరికి అవగాహన కల్పించడం ,చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా చెత్త బండికి ఇవ్వడం మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవడం లాంటి విషయాలపై పూర్తి అవగాహన మనం సంపాదించడమే కాకుండా మరికొందరికి అవగాహన కల్పించడం లాంటివి చేయడం వల్ల మనం మన పర్యావరణాన్ని కాపాడుకున్న వాళ్ళం అవుతాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి సాయికృష్ణ, రెవెన్యూ ఆఫీసర్ రామ్ మోహన్ , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ స్వర్ణ లత, టీ ఎం సి మహాలక్ష్మి ,మున్సిపల్ సిబ్బంది, మెప్మ సిబ్బంది ,ఎన్ జీ ఓ ఆర్గనైజేషన్ పౌర సేవ సమితి అధ్యక్షుడు బియ్యంకర్ శ్రీనివాస్ , మరియు ప్రజలు పాల్గొన్నారు.


నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ శుక్రవారం 06,జూన్,2025


## గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జూన్ 5న అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం




**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**–ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు వాక్ ఫర్ బెటర్ ఎన్విరాన్మెంట్ అంశంపై సింగిల్ యూస్ ప్లాస్టిక్ తిరస్కరించడంపై ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సలహాదారుడు జె. శశిధర్ మరియు మున్సిపల్ కమిషనర్ లు ప్రారంభించి ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణకు బాధ్యులం అన్నారు. అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ ప్రకృతిని గౌరవిస్తూ గాలి,నీరు ఆహారాన్ని కలుషితం కాకుండా కాపుడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు పర్యావరణ పరిరక్షణ నినాదాలు చెబుతూ ప్లకార్డ్స్ తో ర్యాలీని నిర్వహించారు దశరథ ఫౌండేషన్ కొరిపల్లి కృష్ణ సహకారంతో ఉచితంగా చేతి సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, బొలిశెట్టి మధు, గుండూరి కృపాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, వనమాల వెంకటేశ్వర్లు, మీలా మహాదేవ్, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, ఆనంతుల సువర్ణ లక్ష్మీ, ముప్పారపు విజయలక్ష్మీ డా. శిరీష,డా.అలేఖ్య, యామా రజని, బండి రాధాకృష్ణ రెడ్డి, నల్లపాటి మమత,మున్సిపల్ సిబ్బంది,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పేదలకు పారదర్శకంగా అందిస్తాం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి,జూన్5,నవభూమిన్యూస్:**–కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలోని బోడ నరేష్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఆవాసం కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంకింద మంజూరైనఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యేకసిరెడ్డిలి నారాయణరెడ్డిచేతులమీదుగా భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారుఇందిరమ్మ ఇళ్లతోపాటు ప్రభుత్వ పథకాలఅమలులో పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలనుపాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రాధాన్య లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో.కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా. వెంకట్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు జగన్. ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేశవులు. శివలింగం. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్. కృష్ణా నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి. అప్పం శీను. ఎంగలి ప్రసాద్. ఖాదర్. మాజీ వార్డు సభ్యులుసురేష్ నాయక్. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలతోఉపాధ్యాయులు విద్యార్థులకు భోదించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 05 :**ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేకమైన నైపుణ్యాలతో బోధించాలని అన్నిరకాల అంశాల్లో తీర్చి దిద్దాలని జిల్లావిద్యాశాఖఅధికారి భోజన్న పేర్కొన్నారు. హైద్రాబాద్లో జరిగిన బెస్ట్ ప్రాక్టీసెస్ రాష్ట్రసదస్సులో జిల్లాతరపున వెళ్లి రాష్ట్రసదస్సులో ప్రజెంటేషన్ ఇచ్చిన ఉపాధ్యాయులకు జిల్లా కార్యాలయంలో డిఈఓ బొజన్న గురువారం ఘనంగా సన్మానించారు..రాష్ట్రసదస్సుకి వెళ్ళి తిరిగి వచ్చిన ఐదుగురు ఉపాధ్యాయులైన (డి.వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ సోషల్ చిల్పూర్ ఎన్.జైపాల్రెడ్డి,ఎస్జీటీ బాంజీపేట, యం పద్మరాణి ఎస్.జీ.టీ, పెద్ద మడూర్, కే. శిరీష రాణి, టిజిటి మ్యాథ్స్, రెసిడెన్సియల్ స్కూల్ కోడకండ్ల ,ఆర్.రామ్మోహన్ రెడ్డి ఎస్.జీ.టీ మాన్ సింగ్ తండా)వారిని సన్మానంచేశారు. ఈకార్యక్రమంలోఅకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏసిజిఈ రవికుమార్, డిసిఈబి సెక్రటరీ చంద్రబాను, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు గౌసియ బేగం,ఏపిఓ శ్రీధర్,విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది నురుద్దీన్, వరుణ్ ,స్రవంతి, కళావతిలు పాల్గొన్నారు.



# 3సార్లు థంబ్.. 6సార్లు తూకం



**ఖమ్మం–నవభూమి :** ముందస్తు ప్రణాళిక లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ఇటు రేషన్ డీలర్లకు, అటు లబ్ధిదారులకు ముప్పుతిప్పలు తెచ్చిపెడుతోంది. ఈ వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున లబ్ధిదారులకు రేషన్ పంపిణీలో ఇబ్బందులు తలెత్తకూడదని, సకాలంలో చౌకబియ్యం అందని కారణంగా వారు పస్తులుండాల్సిన పరిస్థితి రాకూడదని భావించిన కేంద్ర ప్రభుత్వం.. జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ నెలలో కార్డుదారులు పంపిణీ చేయాలని రాష్ట్రాలను ఆదేశించిన విషయం విదితమే. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా రంగంలోకి దిగడంతో అడుగడుగునా అవాంతరాలు ఎదురవుతున్నాయి. కొత్త సాఫ్ట్‌వేర్‌పై డీలర్లకు అవగాహన కల్పించకపోవడం, బ్లూటూత్ కనెక్షన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడం, ఈ–పాస్ యంత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోటా బియ్యం వేర్వేరుగా చూపిస్తుండడం, కేంద్రం కోటా తీసుకునేందుకు ఒకసారి, రాష్ట్రం కోటా తీసుకునేందుకు మరోసారి వేలిముద్రలు తీసుకోవాల్సి రావడం, మూడు నెలల రేషన్ కోటాకు ఆరుసార్లు బియ్యాన్ని తూకం వేయాల్సి రావడం, ఈలోపు సర్వర్ మొరాయిస్తే మళ్లీ మళ్లీ వేలిముద్రలు వేసి తూకాలు పెట్టాల్సి రావడం వంటివి అటు డీలర్లకు, ఇటు కార్డుదారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. దీంతో డీలర్లు, కార్డుదారులు రోజంతా చౌకదుకాణం వద్దనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి తలెత్తింది. మూడు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ నెలలోనే పంపిణీ చేసే ప్రక్రియను మొదలుపెట్టడం.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లకు, కార్డుదారులకు పరేషాన్‌గా మారింది. అధికారికంగా ఈ నెల 1నే రేషన్ పంపిణీ ప్రారంభమైనప్పటికీ చాలా చోట్ల ఇంకా పూర్తిస్థాయిలో రేషన్ దుకాణాలు తెరుచుకోలేదు. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇస్తుండడంతో కార్డుదారులు కూడా ఒక్కసారిగా రేషన్ దుకాణాల వద్దకు చేరుకొని క్యూ కడుతున్నారు. దీంతో సర్వర్ డౌన్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఫలితంగా డీలర్లు, లబ్ధిదారులు చిరాకు పడుతూనే సహనంతో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాల్సి వచ్చినప్పుడు అందుకనుగుణంగా కొత్త సాఫ్ట్‌వేర్‌పై డీలర్లకు సరైన శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ.. ఆ శిక్షణ అందించకపోవడం, చాలామంది డీలర్లు కొత్త సాఫ్ట్‌వేర్‌పై అవగాహన లేకపోవడం వంటి కారణాలతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పైగా మూడు నెలల బియ్యం ఒకేసారి ఒకే థంబ్‌లో, ఒకే తూకంలో ఇచ్చే అవకాశం లేకపోయింది. సర్వర్ సమస్య కూడా తోడుకావడంతో లెక్కకు మిక్కిలిసార్లు వేలిముద్రలు వేయాల్సి వస్తోంది, అంతకుమించిన సార్లు బియ్యాన్ని తూకం పెట్టాల్సి వస్తోంది. ఫలితంగా ఒక్కో లబ్ధిదారుడికి బియ్యం పంపిణీ చేసేందుకు అరగంట సమయం పడుతోంది. బియ్యం పంపిణీ పూర్తయ్యాక కూడా స్టాక్‌లో రేషన్ కట్ కాకపోవడంతో డీలర్లు తలలు పట్టుకుంటున్నారు. కొత్త సాఫ్ట్‌వేర్.. సరికొత్త చిక్కులుమూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను తీసుకొచ్చింది. దీనిపై శిక్షణ ఇవ్వకుండానే పంపిణీని ప్రారంభించడంతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. డీలర్లకు అవగాహన కలిగేందుకే రెండు మూడు రోజులు పడుతుండడంతో కార్డుదారులు ఎండలో ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రం కోటాకు ఒకసారి థంబ్, రాష్ట్ర కోటాకు మరోసారి థంబ్..మూడు నెలల బియ్యం కోసం లబ్ధిదారులు ఈ–పాస్ యంత్రంలో మూడుసార్లు థంబ్ వేయాల్సి వస్తోంది. డీలర్లు ఆరుసార్లు బియ్యాన్ని తూకం పెట్టాల్సి వస్తోంది. ఉదాహరణకు.. ఒక లబ్ధిదారుడికి 6 కేజీల బియ్యం ఇవ్వాల్సి వస్తే కేజీ ఒకసారి, 5 కేజీలు మరోసారి చొప్పున మూడు నెలల బియ్యాన్ని ఆరుసార్లు తూకం వేయాల్సి వస్తోంది. రాష్ట్రం ఇచ్చే ఒక కేజీ బియ్యాన్ని, కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యాన్ని వేర్వేరుగా తూకం వేయాలని కొత్త సాఫ్ట్‌వేర్‌లో స్పష్టంగా ఉంది. అలాగే, 12 కేజీల వారికి 2 కేజీలు ఒకసారి, 10 కేజీలు మరోసారి, 18 కేజీల వారికి 3 కేజీలు ఒకసారి, 15 కేజీలు మరోసారి, 24 కేజీల వారికి 4 కేజీలు ఒకసారి, 20 కేజీలు మరోసారి తూకం వేయాల్సి వస్తోంది. ఫలితంగా పంపిణీ ప్రక్రియ మరింత ఆలస్యమవుతోంది. వీసీలో కమిషనర్ దృష్టికి ఇబ్బందులు..రేషన్ డీలర్లు, అధికారులతో పౌరసరఫరాల శాఖ కమిషనర్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోనూ డీలర్లు తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. బ్లూ టూత్ తీసివేయాలని, మూడు నెలలకు కలిపి ఒకేసారి థంబ్ తీసుకునే అవకాశం కల్పించాలని, మూడు నెలల బియ్యానికి మూడుసార్లు మాత్రమే తూకం వేసేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని వేడుకున్నారు. కానీ.. కమిషనర్ నుంచి ఎలా హామీ రాలేదని డీలర్ల సంఘం బాధ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో దిగుమతికాని బియ్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రేషన్ దుకాణాలకు బియ్యం ఇంకా పూర్తిస్థాయిలో దిగుమతి కాలేదు. దఫాల వారీగా బియ్యం దిగుమతి చేస్తున్నారు. అన్ని దుకాణాలకు ఒక దఫా బియ్యం దిగుమతి అయ్యాయి. రెండో దఫా బియ్యం పంపిణీ కొన్ని మండలాల్లో ప్రారంభమైంది. 'భద్రాద్రి'లో 2,93,754 రేషన్ కార్డులుభద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 443 రేషన్ దుకాణాలున్నాయి. వీటి పరిధిలో 2,93,754 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిల్లో అంత్యోదయ కార్డులు 21,145, అన్నపూర్ణ కార్డులు 3, ఫుడ్ సెక్యూరిటీ కార్డులు 2,72,606 కార్డులు ఉన్నాయి. ఈ కార్డులకు ప్రభుత్వం ప్రతి నెలా 5 వేల నుంచి 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తుంది. అయితే ఈ మూడు నెలలకు గాను 15 వేల నుంచి 18 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే మూడు నెలల బియ్యం నిల్వ పెట్టలేక డీలర్లు అవస్థలు పడుతున్నారు. మరోవైపు దొడ్డు బియ్యం పాత నిల్వలు కూడా దుకాణాల్లో పేరుకుపోయాయి. జిల్లాలో సుమారు 1,500 నుంచి 2,000 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఉన్నట్లు అంచనా. రేషన్ షాపుల్లో భద్రాద్రి డీసీఎస్‌వో తనిఖీకొత్తగూడెం టౌన్, జూన్ 4: భద్రాద్రి జిల్లా రేషన్ షాపుల్లో కొనసాగుతున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను డీసీఎస్‌వో రుక్మిణీదేవి బుధవారం పరిశీలించారు.

# రాజీవ్ యువ వికాసంపై తీవ్ర అసంతృప్తి

**నిజామాబాద్–నవభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై అన్ని వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఏ వర్గాన్నీ సంతృప్తి పరచడం లేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ పూర్తిగా అమలుచేయలేక చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడుతున్నది. పథకాల అమలుపై అస్పష్టత అందరినీ తీవ్ర నిరాశకు గురిచేస్తున్నది. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ భారీ ప్రకటనలు చేసిన కాంగ్రెస్ సర్కారు తీరా ఇప్పుడు పథకం అమలుపై పూటకో మాట చెబుతున్నది. రెండు పర్యాయాలు గడువు తేదీని పొడిగించి రాజీవ్ యువ వికాసం పథకానికి భారీగా దరఖాస్తులను స్వీకరించింది. మూడు నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో దరఖాస్తుల పరిశీలన ఎటూ తేలడం లేదు. అర్హత, విధివిధానాల విషయంలో అస్పష్టత ఎదురవుతుండడంతో ఎవరిని ఎంపిక చేయాలో అర్థం కాక సర్కారు పెద్దలంతా తలలు ప ట్టుకుంటున్నారు. యు వతకు యూనిట్లు మంజూ రు చేసేందుకు సర్కారు తాజా గా వెనుకడుగు వేసింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఘనంగా ప్రారంభించాలని మొదట్లో సన్నాహాలు చేశారు. తీరా ఏమైందో కాని పథకం ఊసే కరువైంది. ఎప్పుడు ఈ పథకానికి మోక్షం లభిస్తుందో అని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఆశలు తుంచిన సర్కారు..రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆర్థిక సాయం పొందేందుకు చాలా మంది యువత ఆసక్తి చూపారు. ఇందులో భాగంగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 35 వేల 732 యూనిట్లు అందుబాటులో ఉంటే లక్షా మూడు వేల 558 మంది దరఖాస్తులు సమర్పించారు. రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు రుణాల కోసం జూన్ 2 నుంచి తొమ్మిదో తేదీ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని గతంలోనే సర్కారు ఆదేశాలు ఇచ్చింది. మిగిలిన రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల రుణాలను జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో మంజూరు చేయాలని నిర్ణయించింది. మే 29న ఎడిట్ ఆప్షన్ ఇస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఎక్కువ రుణమున్న వారంతా చాలా మంది రూ.లక్షలోపు రుణానికి కుదించుకున్నారు. పైగా సిబిల్ స్కోర్ కింద బ్యాంకర్లు పక్కన పెట్టిన వారికి రూ. 50 వేల రుణానికి అవకాశం ఇవ్వడంతో వారంతా ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి చిన్నపాటి రుణ సాయానికి దరఖాస్తుల్లో ఎడిట్ చేసుకున్నారు. ఆవిర్భావ దినోత్సవం రోజున పిలుపు వస్తుందని చాలా మంది ఆశ పడ్డారు. సీన్ కట్ చేస్తే ఆశావహుల నీళ్లపై సర్కారు నీళ్లు చల్లింది. దరఖాస్తులను లోతుగా పరిశీలించిన అనంతరం ఆర్థిక సాయం అందివ్వాలని సర్కారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లాభం జరుగుతుందని ఆశ పడిన వారంతా బాధపడుతున్నారు. నమ్మించి ముంచుతున్నదని ప్రభుత్వ తీరుపై దరఖాస్తుదారులు మండిపడుతున్నారు. కోతల వైపు మొగ్గు..రాజీవ్ యువ వికాసం పథకాన్ని కొంత మందికే అందివ్వాలనే ఉద్దేశంతో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సాగదీస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. దరఖాస్తుదారుల్లో కొందరిని ప్రాథమిక దశలోనే తొలగించి.. మిగిలిన వారికి అరకొరగా సాయం అందించాలని యోచిస్తున్నట్లు స మాచారం. దరఖాస్తుదారులంతా తమకు ఎప్పుడు యూనిట్లు మంజూరు అవుతాయని ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సమాధానం చెప్పలేక వారంతా మిన్నకుండి పోతున్నారు. పది రోజులపాటు అర్హుల జాబితా రూపకల్పన విషయంలో అధికార యంత్రాంగం కసరత్తు చేపట్టింది. జూన్ 2న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన కొంత మందికి రుణ మంజూరు పత్రాలు అందివ్వాలని యోచించారు. తీరా ప్రభుత్వ ఆదేశాలతో వెనక్కి తగ్గారు. రుణాల కోసం ఎదురుచూసిన యువత ఒక్కసారిగా డీలా పడింది. నిజామాబాద్ జిల్లాకు మొత్తం 22,285యూనిట్లు కేటాయించారు. కాగా దరఖాస్తులు మాత్రం 58,896 వచ్చాయి. కామారెడ్డి జిల్లాకు 13,447 యూనిట్లు కేటాయించగా మొత్తం 44,662 దరఖాస్తులు వచ్చాయి.

## అడ్మిషన్.. ఈ సారీ లేనట్టే

**సంగారెడ్డి,–నవభూమి :** సంగారెడ్డి జిల్లాలో ఈ ఏడాది నవోదయ విద్యాలయం ప్రారంభమయ్యే అవకాశం లేదు. కేంద్రం జిల్లాకు నవోదయ విద్యాలయం మంజూరు చేసినప్పటికీ ఈ ఏడాది విద్యార్థుల అడ్మిషన్లు జరగడం లేదు. 2025–26 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాల కోసం కేంద్రం మూడు రోజుల క్రితం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో సంగారెడ్డి నవోదయ విద్యాలయం పేరు చేర్చలేదు. దీంతో సంగారెడ్డి జిల్లాలో ఈ ఏడాది నవోదయ విద్యాలయం, తరగతులు ప్రారంభమయ్యే అవకాశం కనిపించడం లేదు. నవోదయ విద్యాలయంలో తమ పిల్లలను చేర్పించాలని ఆశపడిన తల్లిదండ్రులకు నిరాశ మిగిలింది. 2025–26 విద్యా సంవత్సరంలోనే నవోదయ తరగతులు ప్రారంభించేందుకు వీలుగా సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూలో తాత్కాలిక క్యాంపస్‌ను జిల్లా యంత్రాంగం సిద్ధం చేసింది. అయినప్పటికీ కేంద్రం నవోదయ తరగతుల ప్రారంభానికి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో మోదీ సర్కార్ తీరుపై ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం బీఆర్ఎస్ సర్కార్ తీవ్రంగా కృషిచేసింది. జిల్లాకు నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ పలుమార్లు ప్రధాని నరేంద్రమోదీ సర్కార్‌పై ఒత్తిడి తెచ్చారు. కేసీఆర్ సర్కార్ కృషి ఫలితంగా మోదీ సర్కార్ గతేడాది డిసెంబర్‌లో సంగారెడ్డి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేసింది. నవోదయ కోసం కాంగ్రెస్, బీజేపీ మధ్యపోరుఏండ్ల తర్వాత సంగారెడ్డికి నవోదయ విద్యాలయం మంజూరైతే అది ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీజేపీలు పోరుకు దిగాయి. 6 డిసెంబర్, 2024న జిల్లాకు నవోదయ మంజూరైంది. నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం జిల్లా యంత్రాంగం ఏడు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించింది. పటాన్‌చెరు మండలంలోని ఐనోల్(30 ఎకరాలు), జహీరాబాద్ మండలంలోని ఖాసింపూర్(35 ఎకరాలు), కల్హేర్ మండలంలోని బాచేపల్లి(30 ఎకరాలు), పుల్కల్ మం డలంలోని బస్వాపూర్(30 ఎకరాలు), అమీన్‌పూర్(25 ఎకరాలు), అందోల్(20 ఎకరాలు), మనూరు మండలంలోని తిమ్మాపూర్(30 ఎకరాలు)లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూములు ఉన్నట్లు జిల్లా యంత్రాంగం నవోదయ విద్యా సమితికి నివేదిక అందజేసింది. జిల్లా యంత్రాంగం నివేదిక అనుగుణంగా నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం నవోదయ విద్యాలయ ఉన్నతాధికారులు ఏడు ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఇదే సమయంలో కొత్తగా మంజూరైన నవోదయ విద్యాలయం ఏర్పాటు విషయమై కాంగ్రెస్, బీజేపీ పోరుకు దిగాయి. జిల్లాకు మంజూరైన నవోదయ విద్యాలయం తన అందోల్‌లో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి దామోదర రాజనర్సింహా పట్టుబడుతున్నట్లు తెలిసింది. మరోవైపు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అమీన్‌పూర్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై ఇద్దరు ప్రజాప్రతినిధులు ఎవరికి వారే పైచేయి సాధించుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. కేంద్రం నవోదయ విద్యాలయం మంజూరు చేసినప్పటికీ అది ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారమని మంత్రి దామోదర రాజనర్సింహా చెబుతున్నట్లు సమాచారం.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్










**మహాముత్తారం జూన్ 5 నవభూమి:** మహాముత్తారం మండలంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని లింగమల్ల పోశయ్య కూతురు సుష్మ – రాజు వివాహ వేడుకలో మరియు గావిడి వెంకయ్య కూతురు రవళి– అరవింద్, జిలపల్లి గ్రామంలో కోడపర్తి లక్ష్మి కత్తెరసాల కూతురు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మాదారం గ్రామంలో భూపెల్లి శ్యామల–బాలకృష్ణ పుత్రిక రక్షిత కర్ణవేదన మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ యువజన నాయకులు జక్కు రాకేష్, పలిమెల మండల అధ్యక్షుడు జువ్వాజి తిరుపతి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీపతి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, బీఆర్ఎస్ నాయకులు రత్నం బక్కయ్య, పంగ సంపత్, మార్క తిరుపతి, భూతం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాతపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు





**పాలకుర్తి నవభూమి జూన్ 05 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన ఐలోని రామయ్య సత్తెమ్మ దంపతుల కుమారుడు సందీప్–శ్రావ్యలవివాహం జనగామ లోని ఎస్ఆర్ గార్డెన్ లో గురువారం జరుగా,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న,పసులాది వెంకటేష్,తోడేటి చిన్న యాదయ్య,బొందుగుల కొండయ్య,గడ్డం యాకయ్య, మారుజోడు సంతోష్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి కృష్ణమూర్తిముఖ్య అతిథిలుగా గురువారం హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు రావుల భాస్కర్,మల్యాల లక్ష్మణ్, బొట్టు శ్రీధర్, పసులాది ప్రశాంత్, వల్లెపు వినోద్ కుమార్,గొల్లపెల్లి సంతోష్, ఐలోని భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించాలి

### గోవధ లాంటి చర్యలకు పాల్పడితే కటిన చర్యలు తప్పవు

**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ కేంద్రంలో జూన్ 7 న నిర్వహించే బక్రీద్ పండుగను ముస్లిం లు ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని కాటారం సీఐ నాగార్జున రావు అన్నారు. గురువారం రోజున సాయంత్రం కాటారం మండల కేంద్రంలోని ముస్లిం మత పెద్దలు,హిందూ మత పెద్దలతో పోలీస్ స్టేషన్ లో ముఖ్య సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రావు మాట్లాడుతూ బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంత మైన వాతావరణంలో ముస్లిం సోదరులు జరుపు కోవాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా మతసామరస్యం పాటించాలని,గోవధ లాంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ,ముస్లింల ఐక్యతకు కాటారం మండల కేంద్రం ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జున రావు,ఎస్ఐ మ్యాక అభినవ్,వెటర్నరీ డాక్టర్,ముస్లిం మత పెద్దలు, హిందూ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

